క్లుప్తంగా

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడ : పాస్టర్స్ ఫెలోషిప్ పట్టణ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వై.నత యేలు, జె.సిల్వీకుమార్, అధ్యక్షుడిగా షేక్ జోసఫ్, ఉపాధ్యక్షులుగా కోర్నేనితోపాటు మరికొందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవుల హక్కుల కోసం తాము కృషి చేస్తామన్నారు.

రిటైర్డ్ అధ్యాపకుడు ఇస్మాయిల్‌కు డాక్టరేట్


ఇస్మాయిల్

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ లెక్చరర్‌గా రిటైర్డ్ అయిన ఎండీ.ఇస్మాయిల్‌కు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం హిందీ విభాగంలో డాక్టరేట్ ప్రకటించింది. 'హిందీ సాహిత్యంలో ముస్లిం సమాజం' అనే అంశంపై హిందీ భాషలో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ షకీలాఖాన్ పర్యవేక్షణలో పరిశోధన చేసి వ్యాసం సమర్పించగా డాక్టరేట్ ప్రకటించారు. త్వరలో నిర్వహించే స్నాతకోత్సవంలో డాక్టరేట్ ప్రదానం చేయనున్నారని ఇస్మాయిల్ తెలిపారు. ఇస్మాయిల్‌కు డాక్టరేట్ రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

హాలియా : దశాబ్ద కాలంగా వివిధ శాఖల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జేఏసీ నాయకులు తెలంగాణ సత్యం అన్నారు. రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మండల కమిటీ నాయకులు సతీష్‌కుమార్, పద్మ, వినోద్‌కుమార్, రాజు ఉన్నారు.

అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

చింతపల్లి : దేవరకొండ నియోజకవర్గంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని బీఎస్పీ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్ర కృష్ణ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముదిగొండ మొగలయ్య, ప్రకాశ్, శ్రీకాంత్, అర్జున్, సైదులు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ గ్రామ సభ

కొండమల్లేపల్లి : ఉపాధి హామీ పనులకు సంబంధించి మంగళవారం గ్రామ సభను కొండమల్లేపల్లిలో నిర్వహించారు. ప్రతి ఏడాది సామాజిక తనిఖీలో భాగంగా ఈ ఏడాది కూడా డీఆర్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించిన రికార్డుల పరిశీలనపై గ్రామ సభలో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఈఓ వీరబాబు, వార్డు సభ్యులు కొడిదాల వెంకటయ్య, శంకర్‌గౌడ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు

గుర్రంపోడు : ఉత్తమ సేవలతో ప్రభుత్వ ఉద్యోగికి మంచి గుర్తింపు వస్తుందని పలువురు వక్తలు అన్నారు. మండలకేంద్రంలోని సబ్ పోస్టాఫీసులో పోస్టల్ ఉద్యోగిగా కొట్ర బుచ్చిరాములు పదవీ విరమణ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరాములను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌లు బుచ్చిబాబు, అశోక్‌రెడ్డి, రవిలు, రిటైర్డు హెడ్ పోస్టుమాస్టర్ బాలకృష్ణ, కృష్ణయ్య, చింతరెడ్డి భూపాల్‌రెడ్డి, సిబ్బంది నీలయ్య పాల్గొన్నారు.

అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకోవాలి

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ పథకాన్ని మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వీరకోటి రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీఈ ఆంగోతు లలితహాతీరాం నాయక్, ఎంపీటీసీలు సోము సైదిరెడ్డి, బాల లక్ష్మీ సత్యనారాయణ, అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

మహాసభల కరపత్రం ఆవిష్కరణ

దేవరకొండ : ఈనెల 28నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహాసభల ప్రచార కరపత్రాలను మంగళవారం దేవరకొండ పల్లా పర్వత రెడ్డి భవన్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లమల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యార్థులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో విజయ్, అర్జున్, శివకుమార్, ఎనిమల్ల సాయి, శ్రీశైలం,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

చెట్లకిందే చదువులు!

- శిథిలావస్థలో ప్రాథమిక పాఠశాల భవనం
- పెచ్చులూడిపడుతున్న తరగతి గది పైకప్పు
- భయాందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు
- సమస్యను పరిష్కరించాలని వేడుకోలు


చెట్లకింద పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు


స్టాఫ్ రూంలో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు


పెచ్చులూడి ప్రమాదకరంగా ఉన్న పాఠశాల గది

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి బడ్జెట్ విద్యారంగా సమస్యల పరిష్కారానికి వేయిల కోట్ల రూపాయాలను కేటాయిస్తున్నట్లు పాలకులు చెబుతున్నారే తప్పా ఆచరణలో మాత్రం కనబడటం లేదు. మండలంల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల కొన్నేళ్ల కిందట నిర్మించినది కావడంతో ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలిపోతుందో కూడా తెలియని పరిస్థితి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

వర్షం వస్తే ఇబ్బందే..

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవనం 1965వ సంవత్సరంలో నిర్మించారు. అంటే ఇప్పటికి 58 సంవత్సరాలు ఆ భవనాన్ని నిర్మించారు. పాఠశాలలో మొత్తం ఐదు గదులను నిర్మించగా అందులో ప్రస్తుతం మూడు గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో ఆ మూడు గదులకు ఉపాధ్యాయులు తాళాలు వేశారు. ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 94 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మూడు తరగతులు శిథిలావస్థకు చేరడం రెండు తరగతుల గదులు మాత్రమే ఉన్నాయి. మిగతా మూడు తరగతుల విద్యార్థులను వరండాలో, చెట్లకింద బోధిస్తున్నారు. వర్షం వస్తే వీరి పరిస్థితి మరీ అధ్వానం.. వర్షానికి ఆరుబయట కూర్చోవడం వీలు కాకపోవడంతో స్టాఫ్ రూంలో కూర్చొబెట్టి బోధిస్తున్నారు. దీంతో పాటు పాఠశాల వంటగది రేకులు కూడా శిథిలమవ్వడంతో భోజనాన్ని ఆరుబయటనే వండుతున్నారు.

'మన ఊరు మన బడి'లో ఎంపికైనా?

తిరుమలగిరి ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వం 'మన ఊరు–మన బడి' పథకంలో ఎంపిక చేసింది. సుమారు రూ. 34 లక్షల వ్యయంతో పాఠశాలలో రెండు నూతన గదుల నిర్మాణం, తాగు నీరు, ప్రహరీ నిర్మాణంతో పాటు పాఠశాల భవనానికి మరమ్మతులు చేయాల్సి ఉంది. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ఏడాది గడుస్తున్నప్పటికీ ఆ పాఠశాలలో మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి పని ప్రారంభం కాలేదు. సంబంధిత కాంట్రాక్టర్ ఆ పాఠశాల కంటే ముందు రెండు, మూడు పాఠశాలల్లో 'మన ఊరు– మన బడి'లో భాగంగా పనులు చేయగా ఆ పనులకు సంబంధించిన బిల్లులే నేటికీరాకపోవడంతో ఈ పాఠశాలలో పనులు చేయడానికి ఆసక్తి చూపడం లేదని తెలిసింది. దీంతో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవచూపి సమస్యను పరిష్కరించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

తరగతి గదుల్లోకి వెళ్లాలంటే భయమేస్తోంది



పాఠశాల భవనం పైకప్పు పెచ్చులూడి కిందపడటంతో తరగతి గదుల్లోకి వెళ్లాలంటేనే భయమేస్తోంది. వర్షం వచ్చినప్పుడు గదుల్లోకి నీరు చేరుతుంది. తరగతి గదులూ సరిపడా లేకపోవడంవతో ఆరుబటయ కూర్చొబెట్టి పాఠాలు బోధిస్తున్నారు.
– సఫావత్ మధు, 5వ తరగతి

ఆరుబయట కూర్చోలేక పోతున్నాం



మా పాఠశాలలో గదులు లేకపోవడంతో మమల్ని ఆరుబయట కూర్చొబెట్టి బోధిస్తున్నారు. ఇలా ప్రతి రోజూ చెట్లకొంద కూర్చోవాలంటే కూర్చోలేకపోతున్నాం. మాకు చాలా ఇబ్బంది అవుతుంది. మాకు తరగతి గదులు నిర్మించి సమస్యను పరిష్కరించాలి.
– సీహెచ్. రాధిక, 3వ తరగతి

సమస్యను పరిష్కరించాలి



పాఠశాల భవనం శిథిలావస్థలకు చేరుకోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నాం. పాఠశాల 'మన ఊరు– మన బడి'లో భాగంగా ఎంపికైనా ఇప్పటి వరకు కరెంట్ పని తప్ప పనులు ప్రారంభం కాలేదు. గత కొన్నేళ్లనుంచి ప్రజాప్రతినిధులకు, అధికారులకు పదుల సార్లు సమస్యను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేసినా నేటికి సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా, అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.
– కొంగరి సత్యనారాయణ, హెచ్‌ఎం

మున్సిపాలిటీ అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయం


హాలియా : 11వ వార్డులో డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : హాలియా మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 11వ వార్డులో ఎమ్మెల్సీ సీడీఎఫ్ నిధుల ద్వారా మంజూరైన రూ.10లక్షల వ్యయం తో నిర్మించనున్న డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ కోటి రెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు పట్టణాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తూ మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా చేస్తుందన్నారు. వార్డు కౌన్సిలర్, జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అనుముల ఎంపీపీ సుమతిపురుషోత్తం, రైతు బంధు సమితి మండల కోఆరినేటర్ రావుల చిన బిక్షం యాదవ్, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, నాయకులు శ్రీనివాస్, రావుల రాంబాబు, ముత్యాలు, వెంకటేశ్వర్లు, మట్టారెడ్డి, నరేందర్‌రావు, అబ్దుల్ హాలీం, ఆంజాద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి : గ్రామాల్లోని మహిళలు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టించిన ఆరోగ్య మహిళా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళా వైద్య సిబ్బంది మహిళలకు ఎనిమిది రకాల ప్రధాన వైద్య సేవలను మహిళలకు అందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నట్వ గిరిధర్, శ్రీనివాస్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, నరేందర్‌రావు, వింజమూరి రవి, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్ఓ కష్ణకుమారి, ఎంఈఓ శ్రీదేవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మండల పరిధిలోని బోత్యతండా, రెడ్యతండా, గుడితండా, జగ్యతండా, కొర్రమాన్‌సింగ్‌తండాలకు చెందిన సుమారు వంద కుటుంబాలు కాంగ్రెస్, బీజేపీ నుంచి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కంకణాల వెంకట్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, చింతకుంట్ల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పరిపాలనా దార్శనికుడు కేసీఆర్

దేవరకొండ : పరిపాలనా దార్శనికుడు సీఎం కేసీఆర్ అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయితీరాజ్ ఈఈ, క్యూసి డివిజన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే దేవరకొండ పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు రుణమాఫీ పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు మాధవరం సునీతజనార్దన్‌రావు, ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ అరుణసురేశ్‌గౌడ్, పంచాయితీరాజ్ ఈఈ మాధవి, డీఈలు లింగారెడ్డి, రామచంద్రారెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, బాలయ్య, వల్లపురెడ్డి, చింతపల్లి సుభాష్, తదితరులున్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధం


సమావేశంలో మాట్లాడుతున్న వడ్త్య దేవేందర్‌నాయక్

- వడ్త్య దేవేందర్‌నాయక్

చందంపేట : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధంగా ఉన్నట్లు దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్ అన్నారు. మంగళవారం నేరెడుగొమ్ము మండలంలోని కాచరాజుపల్లిలో తన అనుచరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రవర్తనతో విసుగు చెంది ఉన్నామని, పార్టీ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను విస్మరిస్తున్న ఎమ్మెల్యేను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే పార్టీ అధిష్టానాన్ని కలిసి ఎమ్మెల్యే తీరును వివరించినట్లు తెలిపారు. ప్రతి గ్రామానా ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను మార్చాలనే తీర్మానాలతో పార్టీ అధిష్టానానికి నివేదించనున్నట్లు తెలిపారు. అనంతరం దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు కూడా తమ సహకారంతో గెలుపొందినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు కనీసం తమను పట్టించుకోకుండా విస్మరిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో అనంతరం ఎంపీటీసీ బిక్కు నాయక్, డిండి మండల నాయకులు యాదగిరిరావులు, దేవరకొండ ఎంపీపీ జానియాదవ్, వీరారెడ్డి, శిరందాసు కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రావు, హనుమంతరెడ్డి, బిక్యానాయక్, పాపయ్య, భరత్, తిరుపతయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్


పెద్దవూర : వెల్మగూడెంలో విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న పాండురంగారెడ్డి

గుర్రంపోడు : పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలకు బుసిరెడ్డి ఫౌండేషన్ అండగా ఉంటుందని ఆ సంస్థ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పాల్వాయి జెడ్పీహెచ్ఎస్, మునీంఖాన్‌గూడెం, మక్కపల్లి గ్రామాల్లో 350మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాలి సరితారవికుమార్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు కంచర్ల విజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోపాల్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి , సర్పంచ్ గట్టుపల్లి నిర్మలా మణిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పెద్దవూర : మండలంలోని వెల్మగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ పాండురంగారెడ్డి స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన విద్యార్థినికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగార్జున, తిరుమలగిరి వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

సూపర్‌వైజర్లకు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు

నాగార్జునసాగర్: అంగన్‌వాడీ టీచర్లు సమ్మె దృష్ట్యా జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను తీసుకుంటున్నట్లుగా అనుముల ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మ మంగళవారం తెలిపారు. నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్ కాలనీలో 7కేంద్రాలు, హిల్‌కాలనీలో 4కేంద్రాలకు సంబంధించిన తాళాలను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆమె వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు వెంకాయమ్మ, గౌసియాభేగం ఉన్నారు.


తాళాలు తీసుకుంటున్న సీడీపీఓ పద్మావతి

సమన్వయంతో పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

దేవరకొండ : దేవరకొండ మండల సమగ్రాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్ అన్నారు. మంగళవారం దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా గ్రామ పంచాయతీల్లో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విధంగా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని ఆయన కోరారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గత సమావేశాల్లో పలుమార్లు గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ఏకరువు పెట్టినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. అంతకు ముందు ఆయా శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలు చదివి విన్పించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శర్మ, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పాల్గొన్నారు.

ఇంటి స్థలం కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్: తన ఇంటి స్థలాన్ని కబ్జా చేసిన పోలీసు అధికారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆర్మీ జవాన్ మేక రవికిరణ్ మంగళవారం విలేకరులకు వెల్లడించాడు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ.. తనకు మిర్యాలగూడ పట్టణంలోని సర్వే నంబర్ 874/1లో వారసత్వంగా సంక్రమించిన 160 గజాల స్థలాన్ని తన భార్య మేక జమున పేరున గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపాడు. తాము హైదరాబాద్‌లో స్థిరపడగా.. ఆ స్థలాన్ని ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టాడని, దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా.. విచారణ చేపట్టి ఆ స్థలం నందిపాటి ప్రభాకర్‌ది కాదని నిర్ధారించుకుని నిర్మాణంలో ఉన్న ఇంటిని మున్సిపల్ అధికారులు కూల్చివేశారని పేర్కొన్నారు. ఇంటిని కూల్చివేసే సమయంలో హయత్‌నగర్‌లో సీఐగా పనిచేస్తున్న ఆర్. నిరంజన్ వచ్చి మున్సిపల్ అధికారులను బెదిరించాడని, దీనిపై కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ చేసిన మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు నేటికీ చార్జిషీట్ వేయలేదని ఆరోపించారు. అంతే గాకుండా తన స్థలం వద్దకు వెళ్తే ఏఎస్ఐ భార్య శైలజ చేత ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించాలని చూస్తున్నారని, టూటౌన్ పోలీసులు సైతం ఏఎస్ఐ ప్రభాకర్‌కే వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తన భూమిని కబ్జా చేసిన ఏఎస్ఐతో పాటు ఆయనకు వత్తాసు పలుకుతున్న మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు, హయత్‌నగర్ సీఐ నిరంజన్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు వివరించాడు.

యూరియాను ఎమ్మార్పీకే విక్రయించాలి


ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ నాగమణి

మిర్యాలగూడ : ఎరువుల దుకాణ యజమానులు రైతులకు యూరియాను ఎమ్మార్పీకే విక్రయించాలని ఏఓ స్టెఫీగ్రాఫ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను సందర్శించి యూరియా స్టాక్‌ను పరిశీలించి మాట్లాడారు. ప్రైవేట్ డీలర్లకు 40టన్నుల యూరియాను అందించామని, ఎమ్మార్పీ ధర రూ.266కే విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. ఆమె వెంట ఏఈఓలు రమేష్, షఫీలు ఉన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రంలోని కో ఆపరేటీవ్ బ్యాంక్‌లో రైతులకు 888 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి రామలింగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల వ్యాప్తంగా ఉన్న రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారి యర్రంశెట్టి జానకిరాములు అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించి మాట్లాడారు. యూరి యా ను రైతులు తక్కువ మోతాదులో వాడుకోవాలన్నారు.

వేములపల్లి : మండలంలోని రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులెవ్వరూ అధైర్య పడవద్దని ఏడీఏ నాగమణి అన్నారు. మంగళవారం మండలంలోని పీఏసీఎస్, ఆగ్రో రైతు కేంద్రాలు, ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఏఓ రుషేంద్రమణి ఉన్నారు.

పెద్దవూర : మండల వ్యాప్తంగా యూరియా సరిపడా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం, మండలంలోని శిర్సనగండ్ల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను ఆయన ఏఓ సందీప్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆంజనేయులు, రైతులు ఉన్నారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి

మిర్యాలగూడ టౌన్ : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జాడీ రాజు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుందారపు రమేశ్ అన్నారు. మంగళవారం స్థానిక బీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన అసెంబ్లీ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం వేములపల్లి మండల బీఎస్పీ కన్వీనర్‌గా రావులపెంట గ్రామానికి చెందిన ఇంద్రపల్లి ప్రమోదును నియమిస్తూ రాజు, రమేష్‌లు నియామకపత్రాన్ని అందజేశారు.

బీఎస్పీ నూతన కమిటీ ఎన్నిక

కొండమల్లేపల్లి : 'పల్లె పల్లెకు బీఎస్పీ.. ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌పీ' కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి మండలంలోని కొల్‌ముంతలపహాడ్ బీఎస్పీ గ్రామ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకారపు వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా ముదిగొండ ముఖేశ్, ప్రధాన కార్యదర్శిగా వస్కుల నాగేంద్రబాబు, కార్యదర్శిగా పేర్ల శేఖర్, కోశాధికారిగా సాయికుమార్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు రమావత్ రమేశ్ నాయక్, మండల అధ్యక్షుడు గ్యార యాదగిరి, రవినాయక్, పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం


బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ

మిర్యాలగూడ : ఇటీవల తమిళనాడులోని శ్రీదర్శిని క్లౌకుడమ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి చిల్డ్రన్ ఆర్ట్ కాంటెస్ట్‌లో విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు జి.వరుణారెడ్డి, బి.ఆదిత్యారాంలకు బెస్ట్ ప్రెజంటేషన్ అవార్డులు, లింతకు పాండ్యస్ అవార్డు, పి.ఆద్యకు పిల్లవాన్‌లతోపాటు మరికొంతమంది విద్యార్థులకు అవార్డులు దక్కాయి. ఈ మేరకు చిత్రలేఖనంలో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం మిర్యాలగూడ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కరుణాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, టైపిస్ట్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

హాలియా : అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమాదేవి, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు రవీందర్, నాగేశ్వర్, ప్రసాద్, వీరాసింగ్‌లు సంపూర్ణ మద్దతు తెలిపారు.

దేవరకొండ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు సమ్మె చేపట్టడంతో ఉన్నతాధికారులకు కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని వెంటనే మానుకోవాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. దేవరకొండ సీడీపీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అలమోని మల్లయ్య, వనం రాధిక, అరుణ, జయమ్మ, మమత, మణెమ్మ, ప్రభావతి, సుజాత, లావణ్య, తదితరులున్నారు.

చింతపల్లి : అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంగన్‌వాటీ టీచర్స్, హెల్పర్స్ సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లా పాండురంగారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీకృష్ణలు వారికి సంఘీభావం తెలిపారు.

కొండమల్లేపల్లి : అంగన్‌వాడీలను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని, తదితర డిమాండ్లతో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మె మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి సీఐటీయూ డివిజన్ కార్యదర్శి నల్లా వెంకటయ్య, శోభ, విజయలక్ష్మి, పద్మ, జ్యోతి, రాధిక, కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినులకు డాక్టర్ ఆనంద్ చేయూత

మిర్యాలగూడ : బంజారా మహిళా ఎన్‌జీఓ డాక్టర్ ఆనంద్, హరిప్రియ సంయుక్తంగా స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకుగాను మంగళవారం పదో తరగతి ఫౌండేషన్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నీట్, ఇంజనీరింగ్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుజాత, చిన గోపాల్, హాస్టల్ వార్డెన్ అహల్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణకాంత్, గోవింద్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : ఫౌండేషన్ కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బంజారా మహిళా ఎన్‌జీఓ డాక్టర్ ఆనంద్, హరిప్రియ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ గిరిజన బాలికల కోసం పోటీ పరీక్షలను తట్టుకునే విధంగా ఫౌండేషన్ క్లాసులను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అహల్య, శ్రీనివాస్, కృష్ణకాంత్, పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి


పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

మిర్యాలగూడ : పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మధ్య స్నేహసంబంధాన్ని పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బాలాజీనాయక్, ట్రస్మా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కృష్ణకాంత్‌నాయక్, నాయకులు రవినాయక్, ఉదయ్‌భాస్కర్‌లు పాల్గొన్నారు.